


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం | 30 జూన్ 2025

పేజీలు 8


- కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం
- అమలు కాని హామీల పై చంద్రబాబును ప్రజలు ముందు దోషిగా నిలబెట్టాలి
- నంద్యాలలో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం
- వైసీపీ రీజనల్ కో..ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** 2027లో జరగనున్న దేశ వాప్త జమిలీ ఎన్నికలకు వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలని వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గత సార్వత్రి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మోసపూర్తి హామీలతో అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తరు. ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పిన హామీలు అమలు కాలేదని, దీనిపై చంద్రబాబు, కూటమి నేతలను ప్రజల మందు దోషిగా నిలబెట్టాలన్నారు. నంద్యాలలో ఆదివారం వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు నంద్యాల జిల్లా పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎమ్మెల్సీ మిగతా 2లో

# జమిలీ ఎన్నికలకు సిద్ధం కావాలి



రీకాల్ చంద్రబాబు పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

## కూటమి పార్టీల మోసాలను

# ఎండగడదాం..!

- జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూర్ కోడ్‌ను ప్రారంభిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ నినాదంతో కూటమి మోసాలను ఎండగడదామని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, జిల్లా పరిశీలకులు గంగుల ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నగరంలోని లక్ష్మి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. కూటమి పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, అధికారంలోకి వచ్చాక మోసపూరిత పాలన సాగించడాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా రూపొందించిన 'రీకాల్ చంద్ర బాబు మేనిఫెస్టో 'ను క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ప్రజలకు అందించడానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, గంగుల ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలతో ప్రజలను నమ్మించారని, ఇంటింటికి హామీల బాండ్లు పంపించి అధికారంలోకి వచ్చారని కానీ ఒక్క హామీకి కూడా న్యాయం చేయలేదని ధ్వజమె త్తారు. సూపర్‌సిక్స్ పేరుతో ప్రజలను మభ్య పెట్టారని, హామీలు నెరవేర్చమంటే మక్కలు విరగ్గొడ తామంటున్న పవన్ కళ్యాణ్‌కు ప్రజలే గట్టి సమాధానం మిగతా 2లో

## తుంగభద్రకు పోటెత్తిన

# వరదనీరు

- 72 టీఎంసీలకు చేరిన నీటి సామర్థ్యం..ఇన్‌ఫ్లో 66 వేల క్యూసెక్కులు
- ఏ సమయానికైన నదికి నీటిని విడుదల చేయనున్న బోర్డు అధికారులు
- నదీతీర ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



జలకళ సంతరించుకున్న తుంగభద్ర జలాశయం

**హొళగుంద,మేజర్‌న్యూస్:** కర్ణాటక,ఆంధ్రాప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల రైతన్నలకు,ప్రజలకు జీవనాడి అయిన తుంగభద్ర జలాశయంకు వరద నీరు పోటెత్తింది. కర్ణాటక విజయనగర (హొస్పేట్) జిల్లా కేంద్రంలో ఉన్న తుంగభద్ర జలాశయం ఎగువ మలేనాడు ప్రాంతాలైన శివమొగ్గ, హగుంబే, చిక్కమంగళూరు,తీర్థహళ్ళి ఆరావళి పర్వాతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జలాశయంకు వరద నీరు ఉధృతంగా వచ్చి చేరుతుంది..డ్యాం గరిష్ట కెపాసిటి 105.788 టీఎంసీలకు గాను ఆదివారం సాయంత్రం నీటి లెక్కల ప్రకారంగాకనిష్టం72 టీఎంసీల పైగా నీటి మిగతా 2లో

## జవాన్‌కు

# కిసాన్ క(న)ష్టాలు



బిఎస్ఎఫ్ జవాన్ ఖలీల్

- ఏకంగా ఎకరం పై చిలుకు పొలం భూ రీసర్వేలో మాయం
- మూడేళ్లుగా జవాన్ విన్నపాలు వినేది ఎవరూ..?
- సరిహద్దుల్లో నుండి సామాజిక మాధ్యమాల్లో మరోమారు వేడుకోలు..
- బిఎస్ఎఫ్ జవాన్ ఖలీల్ కుటుంబానికి న్యాయం చెయ్యాలి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం ఆ వీరజవాన్‌ది.. అమ్మ నాన్నలు కష్టార్జితంతో కొన్న రెండ ఎకరాల పొలం కాస్తా మూడేళ్ల క్రితం గత ప్రభుత్వం తీపుకున్న సమగ్ర భూ రీసర్వేలో ఏకంగా 0.84 సెంట్లు కుదించేశారు. నాటి నుండి బిఎస్ఎఫ్ జవాన్ కుటుంబం కష్టపడి కొన్న భూమిని నష్టపోతున్నందుకు అధికారులకు తనకు సెలవు లభించిన రోజుల్లో కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చెయ్యాడానికి సరిపోతుంది అని ఆందోళన చెందుతున్నారు. దేశ భద్రతలో బాగంగా బిఎస్ఎఫ్ జవాన్‌గా విదుల్లో ఉంటూ తన కుటుంబం మిగతా 2లో



## పల్లెల్లో విచ్చల విడిగా

# బెల్టుషాపులు

- బెల్టుషాపుల బెండు తీయని ఎక్సైజ్ పోలీసులు..?
- ఒకొక్క గ్రామంలో ఐదారు మంది మద్యం విక్రయ దారులు
- మామూళ్లు మత్తులో ఎక్సైజ్ పోలీసులు..?

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని అనేక గ్రామాల్లో విచ్చల విడిగా మద్యం బెల్టుషాపులు పుట్టుకొస్తున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖాధికారులు బెల్లుషాపుల బెండు తీయడంలో విఫలమైయ్యారని, బెల్టుషాపులు పై ఎలాంటి దాడులు నిర్వహించడం లేదని అయా గ్రామాల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మద్యం అమ్మే విక్రయదారులు వారికి ఇచ్చే నెలనెల మామూళ్లుకు అలవాటు పడి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని..? పలువురు చర్చించుకుంటున్నారు.ముఖ్యంగా మండలంలోని కల్లుకుంట గ్రామంలో పగలు రాత్రి అనకుండా బస్టాండ్ ఆవరణంలో సుమారుగా ఐదారు మంది కలిసి కూల్ డ్రింక్ షాపుల్లో మరి కొంత మంది బీడీ బంకులు,పెట్రోలు బంకుల్లో టీ కొట్టుల్లోను మిగతా 2లో

సూర్య
సోమవారం | 30 జూన్ 2025

# తుంగభద్రకు పోటెత్తిన వరదనీరు

(మొదటి పేజి తరువాయి)

సామర్థ్యం నీల్వ ఉన్నట్లు బోర్డు అధికార వర్గాలు తెలిపారు. ఇన్‌ఫ్లో 66 వేల క్యూసేక్స్‌లపైగా వరద నీరు వచ్చి డ్యాంకు చేరుతుందన్నారు. పూర్తి నీటి మట్టం 1633 అడుగులకు గాను 1623 అడుగులకు చేరింది. డ్యాంకు రోజుకు 4 టీఎంసీల మేర నీటి సామర్థ్యం పెరగడం విశేషం. దింతో జలాశయంలో జలకళ సంతరించుకుంది. ఈ సారీ ముందుగానే కర్ణాటకలో రుతుపవనాలు మొదలు కావడంతో డ్యాంకు మొదట్లో నిలకడగా వరద నీరు చేరింది. ఈ నెల 19వ తేది నుండి వరద ప్రవాహం పెరగడంతో అనూహంగా డ్యాంలో నీటిమట్టం కూడా పెగుదలలో ఉంది. వారం వ్యవధిలో 18 టీఎంసీలపైగా నీటి సామర్థ్యం పెరగింది. డ్యాంకు ఉధృతంగా వరద నీరు చేరుతుండడంతో ఏ సమయానికైనా డ్యాం గేట్లను తెరచి నీటి నదికి విడుదల చేయనున్నట్లు బోర్డు అధికారులు ప్రకటించారు. 80 టీఎంసీల నీటిని డ్యాంలో ఉంచుకుని వచ్చిన నీటిని నదికి విడుదల చేస్తామని అధికారులు ముందుగానే చెప్పారు. నీటి లెక్కల బట్టి సోమవారం సాయంత్రం లోపు నీటిని నదికి విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. కావున నదితీర ప్రాంతాల రైతులు, ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారి చేశారు. కర్ణాటక ప్రాంతాలోని కంప్లీ, గంగావతి. శిరుగుప్ప, ఆంధ్రాలోని కౌతాళం, మంత్రాలయం, కర్నూల్ ప్రాంతాల నదితీర గ్రామాల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగభద్రబోర్డు అధికారులు తెలియజేశారు.

# పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు

(మొదటి పేజి తరువాయి)

మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తేన్నారు. అదేవిధంగా జాలవాడీ. హెచ్ మురువణీ. తారాపురం. రంగాపురం. గవిగట్టు. చిన్నతుంభళం. బసలదోడ్డి. గంగులపాడు కంభళదిన్నే. కంభళదహల్. చిన్నకడుబూరు. మేకడోనా. ముచ్చిగేరి. హులికన్వి. బాపులదొడ్డి తదితర గ్రామాల్లో బస్టాపుల్లో, పబ్లిక్ స్థలాల్లో బెల్టు షాపులు మద్యం విక్రయదారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని ఇంత జరుగుతున్న ఎక్సైజ్ కానీ, ఇటు సివిల్ పోలీసు అధికారులు కాని ఏమాత్రం బెల్టుషాపులు పై ఎలాంటి దాడులు చేయకుం డాఅలా వచ్చి అలా వెళ్లి పోతున్నారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.? మరికొంత మంది మద్యంకు అలవాటు పడి వారు గ్రామాల్లో ఈలలు. కేకలు వేయడం రాత్రిళ్ళు గొడవలకు పాల్పడడం, గ్రామాల్లో రోడ్ల పై తిరిగే వారితో గొడవలు పెట్టుకుంటుండడంతో సామాన్య ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు. అలాగే మద్యం సేవించి మహిళలు పై దాడులకు పూనుకోవడం వంటి సంఘట నలు ఇటీవల చోటు చేసుకోవడం వంటివి కూడా జరిగాయని పలువురు గ్రామస్తులు తెల్పుతున్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖాధికారులు స్పందించి గ్రామాలలో పుట్టుకొస్తున్నా బెల్టు షాపుల బెండు తీసి గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని అయాగ్రామాల ప్రజలు మహిళలు ఎక్సైజ్ పోలీసు శాఖాధికారులను కోరుతున్నారు.

# కూటమి పార్టీల మోసాలను ఎండగడదాం..!

(మొదటి పేజి తరువాయి)



విస్తృతస్థాయి సమావేశంలో వైకాపా నాయకులు

చెబుతారన్నారు. ఎస్‌వి మోహన్‌రెడ్డి మాట్లాడు తూ ఒక్కో ఇంటికి రూ. 2040లక్షలు జమ అవుతాయంటూ బాండ్లు ఇచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఇప్పుడు ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఎమ్మిగనూరు ఇంచార్జ్, మాజీ ఎంపి బుట్టా రేణుక మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హామీలకు మోసపోయిన ప్రజలు ఇప్పుడు తీవ్ర పశ్చాత్తాపానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరల పెంపు, భూమి రిజిస్ట్రేషన్ చార్జీల భారం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి

టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు భద్రత లేకపోవడం, చిన్నారులపై అఘాయిత్యాలు పెరుగుతుండడం వారి పాలన వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచాలన్నారు. అనంతరం రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని మాజీ ఎంపి బుట్టా రేణుక, సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మేయర్ బివై రామయ్య, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శ్రీదేవమ్మ, హాఫీజ్ ఖాన్, సతీష్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ సంఘ అధ్యక్షులు రుద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జమిలీ ఎన్నికలకు సిద్ధం కావాలి

(మొదటి పేజి తరువాయి)

గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, గంగుల బ్రిజేంద్రారెడ్డి, నందికొట్కూరు ఇంచార్జి డా. ధారా సుధీర్, మాజీ ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, జడ్పీ ఛైర్మెన్ పాపిరెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మెన్ పిపి నాగిరెడ్డిలు హాజరయ్యారు. ముందుగా దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడు తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వ విధి విధానాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో ప్రజల్లోకి వెళ్లాలన్నారు. హామీలు అమలు కాకపోవడం వల్ల ప్రజలకు కలిగిన నష్టాలను వివరించాల న్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంజీ అనే కార్యక్రమానికి శ్రీకాల రం చుట్టామన్నారు. ఎన్టీఆర్‌ను ఒకసారి వెన్నుపోటు పొడిచి చంద్ర బాబు ఒకసారి సీఎం అయితే 2014లో బూటకపు హామీలతో, 2024లో మాయపు మాటలు, మోసపు వాగ్దానాలతో అధికారాన్ని చేజిక్కించుకున్నారన్నారు. వైసీపీ నాయకులకు నోరు మందమని మాట్లాడటం సరైంది కాదన్నారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లా డుతూ కూటమి ఏడాది పాలనలో కేవలం పింఛన్లు, ఆరకొరగా



సమావేశానికి హాజరైన వైసీపీ నాయకులు

తల్లికి వందనం అనే పథకాలను అందిచిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. జిల్లా, నియో జకవర్గ, మండల స్థాయి నాయకులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యా లను వివరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాబున్నీసా, ఎంపిపి శెట్టి ప్రభాకర్, వ్యవసాయ సలహామండలి మా జీ జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్‌రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ ఉపా ధ్యక్షులు దాల్మిల్ అమీర్, సైమన్, శ్వేతారెడ్డి, డా. శశికళారెడ్డి, జిల్లా ప్రధాన కార్యద ర్శులు, వివిధ విభాగాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# జవాన్‌కు .. కిసాన్ క(న)ష్టాలు

(మొదటి పేజి తరువాయి)

కొల్పోయిన సదరు భూమికోసం సెలవుల్లో వస్తే చాలు రెవిన్యూ లధికారుల చుట్టు మ్యూటేషన్ కట్టడం కార్యాల యాల చుట్టు ప్రదక్షణలు చెయ్యడంతోనే ఉన్న రోజులు కుటుంబంతో సరదాగా గడపలేక పోతున్నా అని మదన పడుతున్నారు. మూడేళ్లుగా తన పని ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్న జవాన్‌కు వచ్చి ఆలోచనతో పంజాబ్ రాష్ట్రంలో దేశ భద్రతకు కాపాలా కాస్తు తన పొలం 0.84 ఎకరాల గురించి ఓ విడియోను ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు తెలియపరచా లని సామాజిక మాద్యమాల్లో వదిలారు ఆ జవాన్ మూ డు, నాలుగు రోజులుగా జవాన్ వదలిన భూ సమస్యపై ఎక్కడా చలన కలగలేదు..

ఇక ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు నారా లోకేష్, రెవిన్యూ మంత్రి తదితరులు చొరువ చూపి దేశ భద్రత కోసం రక్షణ కవచంగా నిలుస్తున్న జవాన్ కుటుంబానికి న్యాయం చెయ్యాల్సి ఉంది..

వివరాల్లోకి వెలితే.. నందవరం మండలం నాగులదిన్నె గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ కుటుంబ పెద్దలు కష్టార్జితంగా 2 ఎకారాల పొలం కొన్నారు. గురుజాల



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
గ్రామ-వార్డు సచివాలయ శాఖ
Verified by
Name: K Sreenivasulu
Designation: TAHSILDAR
Mandal:నందవరం
GOVERNMENT OF ANDHRA PRADESH
ESD
Note : This is a Digitally Signed Certificate, does not require physical signature and this certificate can be verified at https://ap.meeseva.gov.in/ by furnishing the application number mentioned in the Certificate.

గ్రామ సరిహద్దులోని 193 – బి1 నందు ఉన్న ఈ పొలం 1993 నుండి ఆ పొలం రెండెకరాలు సాగు చేసు కుంటున్నారు. సదరు పొలంపై బ్యాంకు రుణం కూడా రెండెకరాలకు పొందారు. గత ప్రభుత్వం చేసిన భూ సర్వేలో ఆ సర్వే నెంబర్ల నందు కొందరి రైతుల ఖాతా ల్లోకి జవాన్ కులుంబం భూమిని చేర్చి 0.84 సెంట్లు మాయం చేశారు. సదరు సర్వే నెబర్లు నందు ఎక్కువగా భుమిని రైతుల నుండి తీసి జవాన్ తల్లి అయిన నబూబి పాస్ పుస్తకంలో చేర్చితే సరిపొయ్యే చిన్నపాటి విషయం ఇక్కడి రెవిన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు.. దీంతో దేశ భద్రతలో ఉన్న జవాన్‌కు కిసాన్ కష్టాలు, నష్టాలు తప్పడంలేదు.

**గ్రామ సేవకుల అండగా.. అదికారులే సర్వేకు శాపంగా..:** గురుజాల గ్రామం సర్వే నెంబర్ 193–బి1 నందు గల భూముల్లో గ్రామ సేవకులు బందువర్గాలకు ఎక్కవగా భూమి ఉన్న నేపద్యంలో వారి అండగా అక్కడ భూములను కొలతలకు వెళ్లకుండా రెవిన్యూ కార్యాల యంలో ఓ అధికారి తోక అడ్డం పెడుతున్నట్టు తెలుస్తుం ది.. ఆయన బదీలిపై వెళ్లినా సర్వే అధికారులు సదరు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ మాటలకు వత్తాసు పలుకుతూ జవాన్ కుటుంబానికి అన్యాయం చేస్తున్నరు అన్న అభియోగం లేకపోలేదు.. ఇకనైనా ప్రభుత్వం చొరువ చూపి బిఎసెఫ్ జవాన్ ఖలీల్ కుటుంబానికి ఉన్న కొంత భూమిని ఎల్‌పి నెంబర్ 1228 నందు చేర్చి న్యాయం చెయ్యాల్సి ఉంది.

**న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తాం.. :** బిఎస్ఎఫ్ జవాన్ ఖలీల్ వదిలన విడియోతో జిల్లాలో మీడియా కదలి వచ్చింది.. సోషల్ మీడియా మొదలుకుని బ్రాడ్ కాస్ట్ చానళ్లు జవాన్‌కు వచ్చిన కష్టాన్ని ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ప్రచారం చేశాయి.. ప్రింట్ మీడియా కూడా జవాన్ కుటుంబానికి అండగా నిలుస్తుంది.. ఇక ఈ విషయంలో జవాన్ కుటుంబానికి ప్రజాసంఘాలు న్యాయం చేసేవరకు వెంట ఉంటామని ముందుకు వస్తు న్నాయి.. తనకున్న కొద్ది సెలవు దినాలు రెవిన్యూ అధికా రుల చుట్టు తిరగడానికి ఉండేదని ప్రశ్నిస్తున్నాయి.. చిన్న సమస్యను గ్రామ సేవకుల మాటలకు రెవిన్యూ అధికారులు సమస్యను తీర్చలేక పోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.



# రేషన్ షాప్ ను ప్రారంభించిన భార్గవ్ రామ్


షాపును ప్రారంభిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని నూతన రేషన్ షాపును టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ ఆదివారం ప్రారంభించారు. ఆళ్లగడ్డ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శివచరణ్ ఎలిమెంటరీ స్కూల్ సమీపాన ఏర్పాటు చేసిన రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ ఈ రేషన్ షాప్‌లో ప్రజలకు ఒకటవ తేదీ నుండి 15వ తేదీ లోపల రేషన్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు, శబరిష్ ప్రసాద్, విజయ్, శీను, టిడిపి నాయకులు చింతకుంట రామశేఖర్ రెడ్డి, నక్కలదిన్నె శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, డీలర్లు పాల్గొన్నారు.

# కల్లూరు సింగిల్ విండో ఛైర్మెన్ పర్ల శేఖర్‌కు సన్మానం


ఛైర్మన్ పర్ల శేఖర్‌ను సన్మానిస్తున్న కురువ సంఘం నాయకులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండల ప్రాథమిక సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన పర్ల శేఖర్‌ను ఆదివారం కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కురువ సంఘం గౌరవ సలహాదారులు టి పాలసుంకన్న, అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె రంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, పెద్దపాడు ధనుంజయ, జిల్లా సహాయ కార్యదర్శి కె దేవేంద్ర, బిసి తిరుపాల్, నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు, జిల్లా నాయకులు పెద్దపాడు పుల్లన్న, బి బాలరాజు, కె వెంకటేశ్వర్లు, రామగిడ్డయ్య, గాలిరెడ్డి, ఓబులేసు, పెద్దపాడు వెంకటేశ్వర్లు శాలువా, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్‌గా పర్ల శేఖర్‌కు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, వెంకటరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**:– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ 4వ పట్టణ సిఐ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నేర ప్రవృత్తికి స్వస్తి పలికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లావ్యాప్తంగా ఉన్న నేర చరిత్ర కలిగిన వారికి, చెడు నడత కలిగిన రౌడీషీటర్లను సంబంధిత పోలీస్ స్టేషన్లకు పిలిపించి స్టేషన్ ఎస్‌హెచ్ ఓలు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిద్దాపురంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

**– 40 మోటర్ సైకిళ్లు, 21 క్వాటర్ సీసాలు స్వాధీనం**


సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్న సిఐ రాము

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించి పత్రాలు లేని మోటర్ సైకిళ్లు, క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ రాము తెలిపారు. ఆదివారం పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిద్దాపురం గ్రామంలో సిబ్బందితో కలిసి సిఐ రాము కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిద్దాపురం గ్రామంలో అనుమానిత ఇళ్లల్లో సోదాలు నిర్వహించామన్నారు. సరైన పత్రాలు లేని 40 మోటార్ సైకిళ్లను, 21 క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. రౌడి షీటర్లు, అనుమానితులు, నేరచరిత్ర గల వారి ఇల్లను ప్రత్యేకంగా తనిఖీ చేశామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. రౌడి షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, బాల్యవివాహాలు, మాదక ద్రవ్యాలు వాటి వల్ల కలిగేప్రమాదాల గురించి వివరించామన్నారు. రోడ్డు భద్రత, సిసి కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కల్పించామన్నారు. శక్తి యాప్, టోల్‌ఫ్రీ నంబర్ల ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి 112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నేర నియంత్రణ కోసం కార్డెన్ సర్చ్ ఆపరేషన్లు నిరంతరం జరుగుతాయన్నారు. నేర నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా పిచికారితో పంటను బెట్టనుండి కాపాడుకోవచ్చు

**తొందరపడి ఫైర్లను దున్నేయ్య కండి వర్షాలు కురుస్తాయి**
**జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు**


పొలంలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

**పాములపాడు,మేజర్‌న్యూస్:** ఎండబెట్టతో ఉన్న పైర్లకునానో యూరియా పొటాషియం పిచికారి చేయడం వల్ల మొక్కజొన్నకు అదనపు బలాన్ని అందిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాధారం పైన ఆధారపడి వేసే వ్యవసాయం కష్టంగా ఉంటుందని అయితే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ఈ ప్రాంతంలో ఏ రకమైన భూముల్లో ఉన్నాయని రైతులను అడిగారు ఎందువల్ల కులాలు దున్నాల్సి వస్తుందని రైతులను ప్రశ్నించగా పంట వేసి 35 రోజుల కావస్తుందని అసలే దిగుబడి అంతంత మాత్రమే ఉందని కాలం వృధా కాకుండా దున్నేశామని అధికారికి తెలిపారు ఆయన స్పందిస్తూ వర్షాలు ఇప్పటికే 34 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిందని ఇంకా వర్షాలు వస్తాయని రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులకు సోయాబీన్ సబ్సిడీ విత్తనాలు కావాలని రైతులు అడగగా అందిస్తామని చెప్పారు అనంతరం పొలాల్లోకి వెళ్లి రైతులతో కలిసి నాన్న యూరియా పిచికారి చేయించి రైతులకు వివరించారు ఆయన వెంట మండల వ్యవసాయ అధికారులు మహేశ్వర్ రెడ్డి టెక్నికల్ ఏవో అయూబ్ భాష ఉన్నారు.

# మంత్రాలయం కురువలపై చిన్నచూపు

**★టిడిపి నాయకులు కురువలను పట్టించుకోవడం మరిచారు**
**★కౌతాళం సహకార సంఘం డైరెక్టర్ పదవికి కురువ వీరేష్ రాజీనామ**



**కౌతాళం, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి నాయకులు కురువలను చిన్నచూపు చూస్తున్నారని కురువ సంఘం జిల్లా కార్యదర్శి, కౌతాళం మండల అధ్యక్షులు కురువ వీరేష్ పేర్కొన్నారు. ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఉన్న ఏడు వ్యవసాయ సహకార సంఘాలకు కురువలకు ఒక స్థానంలోకూడా అధ్యక్ష పదవికి చోటు అందించకుండా కురువలను అవమాన పరిచారన్నారు. ఇందుకు పార్టీ అధిష్టానానికి, మంత్రాలయం పార్టీ పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాం అంటూ ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో 30 వేల నుండి 35 వేల వరకు జనాబా ఉన్న కురువలను విస్మరిస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గతప్రభుత్వం నియోజకవర్గంలో కురువలకు మంచి స్థానంలో నిలిపిందని ఇప్పటి టిడిపి పాలకులు కురువలకు ఎక్కడ కూడా నామినేటెడ్ పదవులకు అర్హులుగా గుర్తింపు ఇవ్వలేదని ఇలా అయితే నియోజకవర్గంలో కురువల ఏకమైతే టిడిపికి తీరని నష్టం వాటిల్లుతుందని గుర్తుంచుకోవాలన్నారు. తనకు ఒక కౌతాళం సహకార సంఘానికి డైరెక్టర్‌గా నియమించడం జరిగిందని ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాను న్న రోజుల్లో టిడిపి నాయకులు కురువలకు ఇలానే చిన్నచూపు చూస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని వెల్లడించారు. శివకుమార్, రమేష్, బీరప్ప, అనమేష్, పాల్గొన్నారు.

# వర్షం కోసం ప్రత్యేక పూజా కార్యక్రమం

**- నందికొట్కూరులో జులై 1న స్వచ్ఛందంగా బంద్**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైతుల ఆకాంక్షలు నెరవేరాలన్న ఆశయంతో, వర్షాభావ పరిస్థితులను తొలగించాలని ఆశిస్తూ, నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలంలోని, పాత మాడుగుల గ్రామం లో దట్టమైన నల్లమల అరణ్యం లో వెలసిన పురాతన శ్రీ దంతాల లింగమయ్య స్వామి ఆలయంలో వర్షం కోసం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం విత్తనాలు ,ఎరువులు ,పురుగుమందుల డీలర్ల కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ దంతాల లింగయ్య స్వామి ఆలయం నల్లమల్ల అరణ్యంలో, పవిత్రతతో నిండి, అనేక శతాబ్దాలుగా భక్తుల విశ్వాసానికినిలయంగా నిలుస్తోంది. ఈ యాజ్ఞంలో భాగంగా,నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లు స్వచ్ఛందంగా పాల్గొంటారని తెలిపారు. నందికొట్కూరు పట్టణంలోని అన్ని విత్తన, ఎరువు, పురుగు మందుల దుకాణాలు జులై 1వ తేదీన పూర్తిగా బంద్ చేస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి అవసరాల నిమిత్తం జులై 1న రైతు సోదరులు రావద్దని సూచించారు.ఇది సాధారణ దుకాణ మూసివేత కాదని, భూమి రక్షణ కోసం చేసే పుణ్య పూజా కార్యక్రమం అని దేవుని అనుగ్రహంతో ఈ వర్ష యాజ్ఞ ఫలదాయకం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుజ్జుల స్వామన్న,ఉమ్మన్న మోహన్ బాబు, మూలింటి వెంకటేశ్వర్లు, కుందూరు మదన్ మోహన్ చౌదరి, గుద్దేటి జనార్ధన్,మీనిగ నాగరాజు, గుజ్జుల గౌరీశ్వర నాయుడు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సమాజంలో దూదేకుల మరియు ముస్లీం మైనార్టీ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి అనేది జీవితంలో తొలి విజయమని అన్నారు. అలాగే భవిష్యత్తు విజయాలకు తొలిమెట్టు లాంటిదని అన్నారు. ఇక్కడి నుంచి వారి అభివృద్ధికి, భవిష్యత్తు ప్రణాళికకు సిద్ధం చేసుకోవాలని అన్నారు. దూదేకుల జాతిలోనే మొట్టమొదట ఐఆర్ఎస్ సాధించి బెంగుళూరులో ఇన్‌కమ్‌టాక్స్ అసిస్టెంట్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సమీర్ బాషా మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా విద్యార్థులు ముందుకెళ్లాలని అన్నారు. ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దూదేకుల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దూదేకుల సంఘం దూదేకుల విద్యార్థులకు మాత్రమే కాకుండా ముస్లీం మైనార్టీలకు నగదు ప్రతిభా పురస్కారాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. డా.బాబన్ మాట్లాడుతూ 105 మందికి ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి అత్యుత్తమ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గబ్బర్ దస్తగిరి, వెస్టెండ్ టైలర్ దస్తగిరి, డా.మహమ్మద్ హుస్సేన్, చిన్న పిల్లల వైద్యులు డా.మహమ్మద్, మిద్దె హుస్సేని, యర్రగుంట్ల పుల్లయ్య, గోస్పాడు హుస్సేని, గుంటూరు నాగూర్ రఫీ, తిరుపతి, ఏలూరు, అనంతపురం, కడప జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూమా బ్రహ్మానంద రెడ్డి

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**:- కిమ్స్ హాస్పిటల్ కర్నూలు సిఓఓ డా. సునీల్ సేపూరి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని కిమ్స్ హాస్పిటల్ కర్నూలు సిఓఓ డా. సునీల్ సేపూరి, ఐఎంఏ సెక్రటరీ డా. ఎస్‌వి రామ్ మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ డా. రామచంద్రనాయుడులు అన్నారు. కర్నూలు కిమ్స్ హాస్పిటల్, కర్నూలు ఐఎంఏ వారి సౌజన్యంతో ఆదివారం రాయలసీమ వైద్యుల కోసం ప్రత్యేకంగా మెన్స్ ఓపెన్ డబుల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ -2025 నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో రాయలసీమ వ్యాప్తంగా ఉన్న డాక్టర్లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా డా. అమరేంద్రనాథ్ రెడ్డి, డా. వాసు రెడ్డి రోలింగ్ ట్రోఫీ గెలుచుకున్నారు. రెండో విజేతగా డా. ఎడ్విన్, డా. భరత్, మూడో విజేతగా డా. సునీల్ కుమార్‌రెడ్డి, డా. అనిల్‌లు నిలిచారు. వైద్య విద్యార్థుల క్యాటగిరిలో మొదటి విజేతగా డా. భరత్, డా. భార్గవ్‌లు నిలిచారు.




బహుమతులు అందుకున్న విజేతలతో డా. సునీల్ సేపూరి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం డాక్టర్లు రోగులకు వ్యాయామం చేయాలని చెబుతుంటారని నేడు ఆ వైద్యులే ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడం అభినందించాల్సిన విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా టోర్నమెంట్‌లు నిర్వహించేందుకు కిమ్స్ హాస్పిటల్ కృషి చేస్తుందన్నారు.

## అధ్యక్షుడిగా చక్రం షబ్బీర్ ఏకగ్రీవంగా ఎన్నిక



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి గ్రామంలోని చిన్నమకానం వీధిలో వెలసిన హజ్రత్ శ్రీలాల్స్వామి కమిటి అధ్యక్షుడిగా వైఎస్సార్సిపి నాయకుడు చక్రం ముల్లా షబ్బీర్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటి సభ్యులు తెలిపారు. శనివారం శ్రీలాల్స్వామి మకానంలో ఏర్పాటు చేసిన కమిటి సభ్యుల సమావేశంలో ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్న చక్రం ముల్లా షబ్బీర్ అహ్మద్ను అధ్యక్షుడిగా, జాయింట్ సెక్రటరిగా కొనసాగుతున్న ముల్లా ఇబ్రహీంను ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన కమిటి సభ్యులు యదావిధిగా కొనసాగనున్నట్లు కమిటి ఏక్రగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చక్రం ముల్లా షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ కమిటి సభ్యాలు, గ్రామ ప్రజల సహాకారంతో గతంలో మా పెద్దలు మొహర్రం పండుగను ఏ విధంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నారో అదే విధంగా పండుగను 10 రోజుల పాటు కులమతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో. ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కమిట్ ట్రేజరర్ వైస్ ఎంపీపీ ముల్లారఫీ. కమిటి మాజి అధ్యక్షుడు ముల్లా జిలాని, సభ్యులు ముల్లా షఫి, ముల్లా దాదాపీర్, ముల్లా, షంషీర్, షేక్షా మోదిన్, ముల్లా షంషీర్, ముల్లా చాంద్బాష, ముల్లా జహంగీర్ తదితరుల పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మర్ కరాటే క్యాంప్

**విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన బిసి ఇందిరమ్మ**



**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** బనగానపల్లెలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మే 24 నుంచి జూన్ 12 వరకు వేసవి కరాటే శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ వేసవి శిక్షణలో బాల బాలికలు 54 మంది విద్యార్థులు కటా-కుమిటే, జూడోలో శిక్షణ పొందారు. శిక్షణలో మంచి ప్రతిభ చూపించిన బాల బాలికలకు సమ్మర్ కరాటే క్యాంప్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ హాజరై బాలబాలికలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా బిసి ఇందిరమ్మ మాట్లాడుతూ కరాటేలో శిక్షణ పొందిన



విద్యార్థులకు బీసీ ఇందిరమ్మ మంచి ప్రోత్సాహంతో పాటు భవిష్యత్తులో ఇంకాఎన్నో సాధించాలనిసూచించారు. అనంతరంపిల్లలకు ప్లాస్టిక్ మీద అవగాహన కల్పించి, 54 మంది పిల్లలకు స్టీల్ బాటిల్, బ్యాగులు అందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చినకోచ్ కరాటే బాషను అభినందించి ఎల్లవేళల బీసీ ఇం దిరమ్మ సహాయసహకారాలు వారికి ఉంటాయనిభరోసా ఇచ్చారు. అలాగే ఈ సమ్మర్ క్యాంప్‌లో ఇన్స్ట్రక్టర్స్ ఫిదా హుస్సేన్, ఫిరోజ్ భాష, జియా అబ్బాస్ ఇన్స్ట్రక్టర్లను కూడా ప్రోత్సహించారు. అనంతరం కోచ్ కరాటే బాష ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణకు ససహకరించిన రామకృష్ణయ్య హెడ్మాస్టర్‌కి ఇందిరమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రారంభమైన కాశిరెడ్డి నాయన 20వ వార్షికోత్సవ వేడుకలు

**కాశిరెడ్డి నాయనకి ప్రత్యేక పూజలు .. ఏర్పాటు చేస్తున్న గ్రామ పెద్దలు**

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఆదివారం నుండి కాశిరెడ్డి నాయన 20వ వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం ఏడుగంటలకు గణపతి పూజ, శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి పూజ, శ్రీ దత్తాత్రేయ స్వామి పూజ, శ్రీ అన్నపూర్ణేశ్వరి పూజ, శ్రీ కాశి నాయన స్వామి పంచామృతాభిషేకం జరుగుచున్నట్లు వారు తెలిపారు. మరియు ఉదయము 9 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణము జరుగుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నము సాయంత్రము వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు వారు. కాశిరెడ్డి నాయనా ఆరాధనకు 400 కేజీల లడ్డును రాంపల్లి పగడిరాయి సుంకన్న కుమారుడు చిన్న లాలప్ప ( హైదరాబాద్) ఇచ్చినట్లు వారు తెలిపారు. అదేవిదంగా 122 గోమాతలను కర్నూలు జిల్లా గోనెగుండ్ల మండలం చిన్న మారేడు గ్రామానికి చెందిన పెద్ద నాగన్న కాశిరెడ్డి ఆశ్రమానికి గోవులను ఇచ్చినట్లు వారు తెలిపారు. రాత్రి 8 గంటలకు డోన్ రవితేజ టీం డి స్టూడియో ఈవెంట్స్ వారిచే డాన్స్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పై పూజ కార్యక్రమాలకు హాజరై స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు.



# శ్రీ ప్రథమనందీశ్వరుడి భూములను అన్యాక్రాంతం కానివ్వం

**- భూములు ఆక్రమిస్తే ఖబర్దార్**

**- జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో దేవాలయాల భూములు అన్యాక్రాంతం కానివ్వమని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు హెచ్చరించారు. ప్రథమనంది దేవాలయం భూముల నుంచి అనుమతులు లేకుండా కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం రస్తా నిర్మాణం చేసే ప్రయత్నం శనివారం రాత్రి చేస్తున్నారని ప్రచార సాధనాల్లో వచ్చిన నేపథ్యంలో నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు ఆదివారం ఉదయం ప్రథమనంది ఆలయం వద్దకు వెళ్లి ఈఓ రామానుజంతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అంతకు ముందు దేవాలయంలో మహా పరమశివుడికి అభిషేకం చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకుని వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలకు భూములు కోట్లు విలువ చేస్తాయని నంద్యాల జిల్లా కావడంతో భూములు గోరంత కూడా అన్యాక్రాంతం కానివ్వను అని కబ్జాదారులకు తనదైన



ప్రథమనందీశ్వరుడిని దర్శించుకుంటున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

శైలిలో ఘాటుగా హెచ్చరించారు. ప్రథమనంది దేవస్థానంకు చెందిన భూమి నుంచి అనుమతి లేకుండా కొందరు స్వార్థపరులు రస్తా నిర్మాణం చేపడుతున్నారని సమాచారం వచ్చిందన్నారు. దేవాయంకు భూమి ఎక్కువగా ఉండడంతో కొందరు స్వార్థపరులు అర్ధరాత్రి జేసీబీలు తీసుకుని వచ్చి రస్తా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేయడం ఈవో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగప్రవేశం చేయడంతో కబ్జాదారులు వెళ్లి పోయారన్నారు. దేవాలయం సంబంధించి భూమిని 1946లో శంకరమ్మ అనే మహిళ కొందరికి రస్తా హక్కులు రాసినట్లు దొంగ పత్రాలు సృష్టించారని అన్నారు. ఇరువర్గాలు కోర్టుకు వెళ్లడంతో కోర్టులో 1990లో రస్తా హక్కులు చెల్లవని తీర్పు ఇచ్చారన్నారు. న్యాయస్థానం తీర్పును గౌరవించకుండా కొందరు కబ్జాదారులు రస్తా ఏర్పాటుకు ప్రయత్నం చేశారన్నారు. కుట్రదారుల వెనుక ఎంత పెద్దమనుషులు ఉన్నా భయపడే పరిస్థితి లేదన్నారు. హిందూ దేవాలయాల భూములు కాపాడుకుంటామని పేర్కొన్నారు. గతంలో దేవాలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరైనా ప్రస్తుం ఆగిపోవడం జరిగిందన్నారు. దేవాలయం చుట్టూ రక్షణ గోడ నిర్మాణ పనులు జరిగే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ, బీజేపీ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి రక్షణ గోడ నిర్మించేందుకు నావంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. దేవాలయాల భూములు ఆక్రమించారని చూస్తే బీజేపీ శ్రేణులు, హిందూ సంఘాలతు పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయన వెంట స్వామిరెడ్డి, బాలన్న తదితరులు ఉన్నారు.

## మాళమల్లేశ్వరస్వామికి విశేషంగా పూజలు





మల్లేశ్వరస్వామికి పూజలు చేస్తున్న మనోహర్‌స్వామి,మాళమ్మదేవి

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామికి ఆదివారం భక్తులు విశేషంగా పూజలు చేశారు. ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర్‌స్వామి లు ఉదయాన్నే స్వామి వారికి రుద్రాభిషేకం, బిల్వార్చాన, పుష్పార్చాన, మహామంగళారతి పూజలు,మాళమ్మ అమ్మ వారికి కుంకుమ,బండారు అర్చన పూజలు చేశారు. భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధికంగా వచ్చి స్వామి,అమ్మ వారికి ప్రత్యేకంగా పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకున్నారు. చిన్నారులు గట్టు మెట్లకు కుంకుమ,బండారును అంటిస్తు గట్టును ఎక్కారు. వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. కమిటి సభ్యులు అన్నాప్రసాదం ఏర్పాటు చేశారు.

# పదోన్నతి పొందిన ఉద్యోగులకు సన్మానం

**డోన్, మేజర్‌న్యూస్ః** స్వామి వివేకానంద సేవా సమితి డోన్ సభ్యుల ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన వివేకనందస్వామి సేవా సమితి కార్యవర్గ సభ్యులు డి. చిన్నపరెడ్డి పదోన్నతిపై హొళగుంద మండలం ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బదిలీ అయిన శుభ సందర్భంగా ఆదివారం స్థానిక కార్యాలయం నందు సభ్యులు ఆయననుఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షులు ఎం.నాగభూషణంరెడ్డి, వ్యవస్థాపకులు మలిశెట్టి జగన్‌మోహన్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శ్రీనివాసులుశెట్టి, కార్యవర్గ సభ్యులు సురేష్‌బాబు, శ్రీనివాసులు, గంగిశెట్టి రమణయ్య, సాయినాథ్, ఏవి.రావులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల కలయిక

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్:** విద్యార్థులు మంచిప్రవర్తనతో మెలగాలని ప్రధానోపాధ్యా యులు, నాగరాజు, రత్నం, ఉపాధ్యాయులు మల్లికార్జున, ఉమాశంకర్, ఈశ్వరయ్య, ఈర లింగయ్యలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైఎంకె హైస్కూలులో 1997-98వ 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు 28వ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ,పిల్లలకు మంచి గుణాత్మక విద్యను నేర్పించాలని ఉద్బోదించారు. సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చక్కటి ఆహార పు అలవాట్లను పాటించాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు గురువులను సన్మానిం చి మెమోంటోలను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు తీపిగుర్తులు, జ్ఞాపకాలను ఒకరినొకరు పరిచయ వేదిక ద్వారా గుర్తుకుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్, విజయ్ కుమార్, విద్యార్థులు రామాంజి, సుధాకర్, రవి, గోపి, విద్యార్థినీలు మాధవి, జయలక్ష్మీ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం దృశ్యం

# తైక్వాండోలో రాణించాలి



అభినందిస్తున్న సెపక్‌తక్రా రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాసులు, శిక్షకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రమ శిక్షణకు మారుపేరు తైక్వాండో అలాంటి క్రీడల్లో విద్యార్థులు రాణించాలని సెపక్‌తక్రా రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కృష్ణానగర్‌లోజరిగిన తైక్వాండో బెల్ట్ టెస్ట్ పరీక్ష ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతిభావంతులకు ఆరెంజ్, ఎల్లో, గ్రీన్, బ్లాక్ బెల్ట్‌లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షకులు నేర్పే మెళకువలు నేరుకొని బెల్ట్ టెస్టులకే పరిమితం కాకుండ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల

# వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడాలి

**ఆదోని, మేజర్ న్యూస్ :** వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు మెంబర్ నథాడ్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, ఇమామ్ ఖాసీం మసీద్ రిజిష్టర్ 2017లో ఎన్.ఎమ్.డి ఇస్మాయిల్ ఉన్నారు. గతంలో జి.ఓ.నెం. 21 ఆర్.టి. నెం. 5, ఇన్స్‌పెక్టర్ ఆడిట్ 2017లో జారీ చేశారు. ఈ విషయంపై వక్ఫ్‌బోర్డు కర్నూలులో 15.02.2025వ తేదిన అన్ని డాక్యూమెంట్లు సిఈఓకు ఇవ్వడం జరిగింది. అనంతరం సోహేల్ వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ ఆదోనికి వచ్చి ఆరు దుకాణాలు, రెండు ఇళ్లను తనిఖీ చేసి డాక్యూమెంట్లు సీఈఓ వద్దకు పంపడం జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర అధికారులు పెండింగ్‌లో పెట్టారు. జాని సోఫీ క్లర్క్ రహంతుల్లా కొంతమంది కబ్జా చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఫైల్ చైర్మన్ వద్ద పెట్టి సంతకం చేయించాలి. ఈ విషయంపై సీఎం క్యాంపు కార్యాలయానికి అర్జీ ఇచ్చినా ఏలాంటి ఫలితం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రిజిష్టర్ కమిటీ చేసి వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడాలని సీఎంను కోరుతున్నారు. లో పాల్గొనే అవకాశాన్ని సంపాదించాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించే వారికి రానున్న రోజుల్లో మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తద్వారా క్రీడాకోటాలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో విరామ ఉద్యోగి మల్లికార్జున, తైక్వాండో శిక్షకులు రాంబాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



నథాడ్ ఇస్మాయిల్

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

**ఎమ్మిగనూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** యువ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి బుట్టా రేణుక భర్త బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా నీలకంఠ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జూనియర్ కాలేజీ మైదానంలో వైయఫ్ ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, సెక్రటరీ పాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నీలకంఠ మాట్లాడుతూ క్రీడాకారులు అన్ని విధాల ఆటలో రాణించి అద్ దేశ రాష్ట్రస్థాయి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తమ సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సునీల్ కుమార్, కోటకొండ నరసింహులు, విశ్వనాథ రమేష్, ప్రభాకర్, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో బుట్టా నీలకంఠ

# అలరించిన సంగీత విభావరి



డిఎస్పీ మహబూబ్ బాషాకు పుష్పగుచ్చం అందిస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ప్రకాష్ గ్రూప్ వారి ఆద్వర్యంలో ఆదివారం ఆర్గనైజర్ రాణి ఏర్పాటు చేసిన సంగీత విభావరి కార్యక్రమం శ్రోతలను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ డిఎస్పీ మహబూబ్ బాషా, టిడిపి 2వ వార్డు కార్పొరేటర్ లతీఫ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సంతోషాన్ని, ఉల్లాసాన్ని, ఆనందాన్ని పంచేందుకు చక్కని సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చయడం హర్షణీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మనిషి ఆరోగ్యానికి, ఆనందానికి, ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ గ్రూపు మెలోడి ఆర్కెస్ట్రా సభ్యులను, గాయనీ, గాయకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయనీ, గాయకులైన రాణి, సుధారాణి, ప్రకాష్, పుష్పరాజు షాకూర్ తదితరులు హిందీ, తెలుగు భాషలో పాటలను వినిపించారు.

# శిథిలావస్థకు చేరిన పోలీస్ గృహాలు

**రక్షణ కల్పించే రక్షక బటులకు గృహాలు కరువు..**
**అద్దె గృహాల్లో కొలువుదిరిగిన పోలీసులు..**



ఎస్సై నివాసం ఉన్న గృహం



పూర్తిగా శిథిలావస్థకు చేరిన పోలీస్ గృహాలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రక్షక బటులకు నిలువ నీడ లేక అద్దె గృహాల్లో కొలువుదీరి అనేక ఇబ్బందులు పడుతున్న వైనం చాగలమర్రిలో చోటుచేసుకుంది. వివరాల మేరకు బ్రిటిష్ కాలం నాటి నుండి చాగలమరి పోలీస్ స్టేషన్ కు ఓ చరిత్ర ఉంది. బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం పోలీస్ స్టేషన్ గా ఉన్న స్టేషన్, ధనాగారంగా ఉండేది. ఈ దనాగారాన్ని స్వాతంత్రం వచ్చిన తర్వాత, సిరివెళ్ల తాలూకా ఏలుబడి కింద చాగలమర్రిని పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేసి అప్పటి ధనాగారం కేంద్రమును పోలీస్ స్టేషన్ నిలయంగా మార్చడం జరిగింది. ప్రభుత్వము ఎస్సై తోపాటు సిబ్బందిని ఏర్పాటు చేసి మండల ప్రజలకు రక్షణగా నిలిచింది. ఇందులో పనిచేస్తున్న ఎస్ఐ, పోలీసులకు ఉండేందుకు గృహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గృహాలలో స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐతో పాటు, సిబ్బందికి గృహాలను ఇవ్వడం జరిగింది. ఈ గృహాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో, నివాసం ఉండేందుకు ఇబ్బందికరంగా మారడంతో విధులు నిర్వహిస్తున్న పోలీసులు గృహాలను అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం హౌసింగ్ రెంట్ అలవెన్స్ తక్కువగా ఇవ్వడం, ఇంటి అద్దెలు ఎక్కువ ఉండడం వల్ల అనేక కష్టాలు ఎదురవుతున్నాయి. ఉన్న పోలీస్ క్వార్టర్స్ పూర్తిగా శిధిలావస్థకు రావడం, గృహాల పెచ్చులు ఊడుతు ఒడడంతో ఏదైనా జరగడానికి జరిగితే ఇబ్బందులు ఎదురవుతాయని, విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఎక్కువ అద్దె అయినా గృహాలను రెంటుకు తీసుకొని నివాసం ఉండడం జరుగుతుంది. ప్రభుత్వం స్పందించి గృహ నిర్మాణాలు చేపట్టాలని పోలీస్ స్టేషన్లో విధులు వేస్తున్న పోలీసులు కోరుచున్నారు.

**ప్రమాదాలు సంభవిస్తాయని అద్ద గృహాల్లో నివాసం ఉంటున్న పోలీసులు. ఎస్సై సురేష్ :** చాగలమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ప్రభుత్వం పోలీస్ గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఈ గృహాలు పూర్తిగా శిదీలావస్థకు చేరడంతో అందులో నివాసం ఉండాలంటే ప్రమాదాలు జరుగుతాయన్న ఉద్దేశంతోనే ఎక్కువ రెంట్ అయిన అద్దెకు తీసుకొని పోలీసులు నివాసం ఉంటున్నారని ఎస్సై సురేష్ వివరణ ఇచ్చారు.



చాగలమర్రి ఎస్సై సురేష్

# అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలోని మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ తేజేశ్వరి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్వాడీ కార్యకర్త, 11 అంగన్వాడి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అందులో భాగంగా దొర్నిపాడు మండలంలోని వెంకటేశ్వర నగర్‌లో అంగన్వాడీ కార్యకర్త (బిసి..ఈ) పోస్టు ఖాళీగా ఉందన్నారు. అలాగే దొర్నిపాడు మండలానికి సంబంధించి దొర్నిపాడు–5, అర్జునపురం (బిసి.. బి) అలాగే వెంకటేశ్వర నగర్ లో (ఎస్టి) ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రుద్రవరం మండలానికి సంబంధించి పేరూరు–1 (ఎస్సీ), కోటకొండ –2 (ఓసి), పెద్ద కంబలూరు–2 (బిసి..డి) ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే చాగలమరి మండలంలో చిన్న భోదనం (బిసి.. సి), వనిపెంట (ఓసి) ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆళ్లగడ్డ మండలంలోఆళ్లగడ్డ–8 (ఓసి) అలాగే ఉయ్యాలవాడ మండలం పుచ్చకాయ పల్లె (ఓసి), సిరివెళ్ల మండలం సిరివెళ్ల– 9 (ఓసి) ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులై 1-07-2024 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండే వారు అలాగే అదే గ్రామంలో నివసించేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు వెంట అవసరమైన ధ్రువపత్రాలు జిరాక్స్ కాపీలను జతపరిచి జూలై 1 నుంచి 10వ తేదీ సాయంత్రంలోగా తమ కార్యాలయంలో అందించాలన్నారు.



# కరాటే క్రీడాకారులను అభినందించిన బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి సమ్మర్ క్యాంపులో కరాటీ శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకా రులను అభినందించి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు, క్రీడాకారులకు తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని విద్యార్థులలో కరాటే ఆత్మరక్షణ కోసం ఎంతో అవసరమని అన్నారు. కరాటే మాస్టర్‌లను అభినందిం చారు. ముందుగా బి.సి రాజారెడ్డిని కరాటే మాస్టర్‌లు శాల్వతో సత్క రించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్‌ను బాష , ఫిరోజ్, జీహాలు బి.సి రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. కరాటే నందు జాతీయ క్రీడాను చిన్నతనం నుండి విద్యార్థులను పోత్సహించడం వల్ల మానసిక ధృఢత్వం ఏర్పడుతుందని బి.సి రాజారెడ్డి తెలిపారు.



# వాల్మీకుల ఎస్‌టి సాధనకై కృషి చేయాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** వాల్మీకి,బోయలను ఎస్‌టిల్లో చేర్చేందుకు ప్రతిఒక్కరు పార్టీలకు అతీతంగా కృషి చేయాలని దక్షిణ భారత వాల్మీకి సేవా ట్రస్ట్ బెంగళూరు రంగనాయకులు, డాక్టర్ భవాణీ ప్రసాద్‌లు అన్నారు. ఆదివారం నగరంలోని బిర్లా కాంపౌండ్ నందు వాల్మీకి బోయ సేవా సంస్థ కార్యాలయ ఆవరణలో వాల్మీకులను ఎస్‌టిలో చేర్చే విషయమై ప్రభుత్వంతో చర్చించుటకు కార్యచరణ గురించి మాట్లాడారు. ఎస్‌టి సమస్యపై భవిష్యత్తు ప్రణాళిక గురించి చర్చించారు. వాల్మీకులను ఎస్‌టిలో చేర్చేంతవరకు పోరాటం ఆగదన్నారు. అనంతరం డాక్టర్ భవాణి ప్రసాద్‌కు ఉత్తమ డాక్టర్ అవార్డు రావడంతో నాయకులు ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి వాల్మీకి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాల్మీకి నాయకులు కుబేర స్వామి, వాల్మీకి బోయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణమనాయుడు, రామనాయుడు, విజిఆర్ కొండయ్య, మంత్రాలయం లక్ష్మన్న, జగ్గాపురం ఈరన్న, బోయ పులికొండన్న, కోసిగి వెంకటరెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, జట్టప్ప, ఆలూరు ఈరన్న, ఎల్లార్తి అర్జున్, బేతం కృష్ణుడు, విష్ణుమూర్తి, డాక్టర్ కృష్ణమూర్తి, సత్రం రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గతవారం తరువాయి)

### పేదరికం - ప్రాక్టీస్ బిట్స్

**52. గ్రామీణ పేదరికాన్ని తగ్గించడంలో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు (డిఆర్‌డిఎ) ఎలా తోడ్పడుతున్నాయి?**

ఎ. దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో డిఆర్‌డిఎలు పంచాయితీ రాజ్ సంస్థలుగా పనిచేస్తున్నాయి.

బి. పేదరికం, పోషకాహార లోపాలకు గల కారణాలపై శాస్త్రీయ అధ్యయనాన్ని చేపట్టి వివరణాత్మకమైన పరిష్కార చర్యలను సిద్ధం చేస్తుంది.

సి. పేదరిక వ్యతిరేక కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయటానికి డిఆర్‌డిఎలు ఇంటర్ సెక్టోరల్ మరియు ఇంటర్ డిపార్ట్‌మెంటల్ సమన్వయం మరియు సహకారాన్ని పొందుతాయి.

డి. పేదరిక నిరోధక కార్యక్రమాల నిర్వహణ, మరియు వాటికోసం ఉద్దేశించిన నిధులను పర్యవేక్షించి, సమర్ధవంతంగా వినియోగించబడడంలో డిఆర్‌డిఎలు బాధ్యత వహిస్తాయి.

పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏవి సరైనవో గుర్తించుము.

1. సి మరియు డి మాత్రమే
2. డి మాత్రమే సరైనది
3. ఎ,బి,సి,డిలు సరైనవి
4. ఎ,బి,సిలు మాత్రమే సరైనవి.

జవాబు : 1

**53. గ్రామీణాభివృద్ధి అంటే**

ఎ. సర్వేలు నిర్వహించడం, డేటాను రికార్డ్ చేయడం మరియు జనాభా గణాంకాలపై సమాచారాన్ని సేకరించడం.

బి. గ్రామీణ జీవితాలను మెరుగుపరచడం, ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడం, గ్రామీణ ప్రజలను సామాజిక, సాంస్కృతిక మరియు ఆర్థిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం.

సి. చట్టాలు మరియు నిబంధనలను ప్రవేశపెట్టడం

డి. ప్రాథమిక స్థాయిలో రాజకీయ సంస్థలకు సంబంధించిన కొత్త విధానాలను ప్రవేశపెట్టడం.

జవాబు : బి

**54. భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కింది వాటిలో ఏది ముఖ్యమైనది?**

ఎ. గ్లోబల్ మార్కెట్ విస్తరణ

బి. కుటీర పరిశ్రమల స్థాపన

సి. సామాజిక మౌలిక సదుపాయాల కల్పన

డి. ఎన్‌జిఓలు

సమాధానం : సి

**55. జే.సి. కుమారప్ప ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించారు. కింది వానిలో దేనిని నొక్కి చెప్పారు?**

ఎ. నీటి పారుదల సౌకర్యాలను విస్తృతపరచడం

బి. శ్వేత విప్లవం

సి. హరిత విప్లవం

డి. గ్రామీణ పారిశ్రామికీకరణ

జవాబు : డి

**56. భారతదేశంలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి శిక్షణ మరియు పరిశోధనలు చేసే సంస్థ ఈ క్రింది వానిలో**

ఎ. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీరాజ్

బి. రూరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్

సి. నేషనల్ రూరల్ ఇన్‌స్టిట్యూట్

డి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు

జవాబు : ఎ

**57. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పిఎమ్‌జిఎస్‌వై) కు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించుము.**

ఎ. పిఎమ్‌జిఎస్‌వైని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 2000 సంవత్సరంలో ప్రారంభించారు.

బి. ఈ పథకం ప్రస్తుతం మూడవదశ (పిఎమ్‌జిఎస్‌వై-3)లో ఉంది. దీనిని మాజీ ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ 2018-19 బడ్జెట్ ప్రసంగంలో ప్రారంభించారు.

సి. ఈ పథకం క్రింద ప్రస్తుతం 5,99,090 కి.మీ. మేర రహదారిని నిర్మించడం జరిగింది.

డి. మైదాన ప్రాంతాల్లో 500 కంటే ఎక్కువ జనాభా మరియు కొండ ప్రాంతాల్లో 250 కంటే ఎక్కువ జనాభా ఉన్న నివాసాలకు రోడ్డు కనెక్టివిటీని అందించడం ఈ పథకం లక్ష్యం.

పై అంశాలలో సరైనది గుర్తించుము.

1. ఎ,డి మాత్రమే
2. సి,డి సరైనవి
3. ఎ,సి,డి
4. ఎ,బి,సి,డి సరైనవి.

జవాబు : 4

**58. అడపిల్లల తిరస్కరణలను రక్షించడంద్వారా లింగ వివక్షను నిరోధించడం ఏ పథకం లక్ష్యంగా ఉంది?**

ఎ. జనని పథకం

బి. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్

సి. అన్న అమృత హస్తం

డి. బాలికా శిశు రక్షణ పథకం.

జవాబు : డి

**59. జననీ సురక్ష యోజన అనేది ఒక**

ఎ. 100% రాష్ట్ర ప్రాయోజిత పథకం

బి. 100% కేంద్ర ప్రాయోజిత పథకం

సి. కేంద్ర, రాష్ట్రాల వాటా 50:50

డి. 100% ప్రైవేట్‌రంగం స్పాన్సర్ చేయబడుతుంది.

జవాబు : బి

**60. జననీ సురక్ష యోజన (జెయస్‌వై) ని జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్‌ఆర్‌హెచ్‌ఎమ్) కింద కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ కింది వాటిలో ఈ పథకం యొక్క లక్ష్యాలు ఏవి?**

ఎ. దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాల్లోని గర్భిణీ స్త్రీలకు మెరుగైన ఆహారం అందించడం.

బి. ఆరోగ్య కేంద్రంలో డెలివరీ సమయంలో మరియు ప్రసవానంతరం సంస్థాగత సంరక్షణను అందించడం.

సి. ప్రసూతి మరణాల మరియు శిశు మరణాల రేటును తగ్గించడం.

డి. అర్హత కలిగిన గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రయివేటు ఆరోగ్య సదుపాయం పొందిన తల్లి వయసు మరియు పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా నగదు సహాయం పొందటానికి అర్హులు.

పై స్టేట్‌మెంట్‌లను అనుసరించి సరైన సమాధానం ఎంచుకొనుము.

1. ఎ,బి,సి మరియు డి
2. ఎ మరియు డి
3. బి,సి మరియు డి
4. బి మరియు డి

జవాబు : 3




(గత సంచిక తరువాయి)

### ప్రభుత్వ పథకాలు

**పధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎమ్‌ఎఫ్‌బివై) :**

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 18, ఫిబ్రవరి 2016న ప్రారంభించారు.
- రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడంలో సహాయపడే పంట వైఫల్యానికి వ్యతిరేకంగా సమగ్ర బీమా రక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ పథకం వన్ నేషన్ - వన్ స్కీమ్ థీమ్‌కు అనుగుణంగా రూపొందించబడింది.
- ఇది జాతీయ వ్యవసాయ బీమా పథకం మరియు సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం అనే రెండు పథకాలను భర్తీ చేస్తుంది.

**లక్ష్యాలు :**

1. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, వ్యాధుల ఫలితంగా నోటిఫై చేయబడిన ఏదైనా పంట విఫలమైనపుడు రైతులకు బీమా కవరేజ్, ఆర్థిక సహాయం అందించబడుతుంది.
2. వ్యవసాయంలో కొనసాగేలా రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడం.
3. వినూత్న మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించేలా ప్రోత్సహించడం.
4. వ్యవసాయ రంగానికి రుణప్రవాహాన్ని నిర్ధారించడం.

ప్రీమియం :

- అన్ని ఖరీఫ్ పంటలకు (ఆహారం మరియు నూనెగింజలు) 2% మరియు అన్ని రబీ పంటలకు 1.5% మాత్రమే ఏకరీతి ప్రీమియం రైతులు చెల్లించాలి.
- వార్షిక వాణిజ్య మరియు ఉద్యాన పంటల విషయంలో రైతులు చెల్లించవలసిన ప్రీమియం 5% ఉంటుంది.
- 2016-17లో ప్రారంభమైనప్పటి నుండి 56.96 కోట్ల దరఖాస్తులు రాగా 1,54,469 కోట్ల క్లెయిమ్‌లు చెల్లించబడ్డాయి.

**స్కిల్ ఇండియా మిషన్ (యస్‌ఐఎమ్) :**

- 2015లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్కిల్ ఇండియా మిషన్‌ను ప్రారంభించారు.
- 2022నాటికి దేశంలో 40 కోట్ల మందికి పైగా వివిధ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన (పిఎమ్‌కెవివై) :**

- ఈ పథకం 2015లో ప్రారంభించబడినది.
- పెద్ద సంఖ్యలో భారతీయ యువత పరిశ్రమకు సంబంధించిన నైపుణ్య శిక్షణను పొందేలా చేయడం, వారికి మెరుగైన జీవనోపాధిని కల్పించడం ఈ పథకం లక్ష్యాలు.

**మేక్ ఇన్ ఇండియా :**

- సెప్టెంబరు 2014లో మేక్ ఇన్ ఇండియా చొరవను ఆవిష్కరించారు.

**లక్ష్యాలు :**

- భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్‌గా రూపొందించడం.
- తయారీ రంగం యొక్క సహకారాన్ని జిడిపికి 25%కి పెంచడం.
- 2022 నాటికి 100 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించడం
- దేశంలో వ్యాపారాన్ని సులభతరం చేయడం.
- విదేశీ సంస్థలకు మాత్రమే కాకుండా దేశీయ కంపెనీలు తమ ప్లాంట్లను దేశంలో ఏర్పాటు చేసుకోవటానికి ప్రోత్సాహాన్ని అందించడం.
- అయితే తయారీ రంగం యొక్క జిడిపి వాటా 2022 నాటికి 25%కి చేరుకుంటుందని అంచనా వేయబడింది. అయితే వాస్తవానికి 2013-14లో 16.7% నుండి 2023-24లో 15.9%కి పడిపోయింది.

**స్టార్టప్ ఇండియా :**

- స్టార్టప్ ఇండియా, జనవరి 16, 2016లో ప్రారంభమైనది.
- దేశంలో ఇన్నోవేషన్ మరియు స్టార్టప్‌ల వృద్ధి కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో స్టార్టప్ ఇండియా యాక్షన్ ప్లాన్‌ను ప్రధాని ప్రారంభించారు.
- దేశ నిర్మాణానికి, సామాజిక ఆర్థికాభివృద్ధికి మరియు స్వావలంబనకు దోహదపడే స్టార్టప్‌లను గుర్తించి ప్రోత్సహించేందుకు 2022లో జనవరి 16ని జాతీయ స్టార్టప్ డేగా ప్రధాని ప్రకటించారు.
- ఈ పథకం క్రింద ప్రభుత్వం, అంకుర పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి పన్ను, సబ్సిడీ, మూలధన సబ్సిడీలను ప్రకటించింది.
- స్టార్టప్ పరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వం మూడు సంవత్సరాల పాటు ఆదాయ పన్ను మినహాయింపును ప్రకటించింది.

**స్టాండ్ - అప్ ఇండియా పథకం :**

- ఏప్రిల్ 5, 2016లో ప్రారంభమైనది.
- ఈపథకం 2025 సంవత్సరంవరకు పొడిగించబడినది.
- యస్‌సి, యస్‌టి మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యము.
  1కోటి రూపాయల వరకు ఋణ సౌకర్యాన్ని అందించబడుతుంది.
- గత 7సంవత్సరాల్లో 1,80,636 ఖాతాలకు సంబంధించి ఈపథకం క్రింద రూ.40,710కోట్లు మంజూరు చేయ బడ్డాయి.
- ఈపథకం క్రింద ఇచ్చిన ఋణాలలో 80% పైగా మహిళలకు అందించబడ్డాయి.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# అడవి పందిని వెటాడిన నిందితుడు అరెస్టు..

**అడవి పంది కళేబరం స్వాధీనం..**
**నామ మాత్రంగా ఒకరి మీద కేసు నమోదు**
**పేలుడు పదార్థాలను వదిలేసిన అటవీ సిబ్బంది**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని కెపి తాండ గ్రామంలో ఆదివారం ఉదయం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో అడవి పందిని వేటాడి చంపిన కేసులో అదే గ్రామానికి చెందిన నిందితుడు మూడె బాలునాయక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, అడవి పంది మృత కళేబరాన్ని స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి. వనిపెంట సెక్షన్ బీట్ ఆఫీసర్ జె.శుభాష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం కెపి తాండ గ్రామంలో తనిఖీ నిర్వహించగా గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతం సమీపంలో అదే గ్రామానికి చెందిన మూడె బాలునాయక్ అనే వ్యక్తి అడవి పందిని వేటాడి చంపి, మంటల్లో కాల్చుతుండగా నిందితున్ని అదుపులోకి తీసుకోని అతని వద్ద నుండి 3 మచ్చు కత్తులు, పంది మృత కళేబరాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఫారెస్టు అధికారుల ఆదేశాల మేరకు పంది మృత కళేబరాన్ని చాగలమర్రిలోని ఫారెస్టు కార్యాలయానికి తరలించి. డి. పనిపెంట, ముత్యాలపాడు తాండ బీట్ సిబ్బంది సమక్షంలో పశువైద్యాధికారిచే పోస్టుమార్టం నిర్వహించి దహనం చేయడం జరిగిందన్నారు. నిందితుడు బాలు నాయక్ను రిమాండుకు తరలించినట్లు జె.శుభాష్ తెలిపారు. ఈ అడవి పంది వేటలో గ్రామానికి చెందిన 7మంది పాల్గోనగా, ఆటవీ అధికారులు మాత్రం నామ మాత్రంగా ఒకరి మీద మాత్రమే కేసు నమోదు చేయడమే కాకుండా వేట ఉపయోగించిన ప్రేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోకుండా అక్కడే వదిలి వచ్చినట్లు గ్రామస్తుల సమాచారం. ప్రభుత్వం నల్లమల ఆటవీ ప్రాంతంలోని వన్య ప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తుంటే అధికారుల నిర్లక్ష్యం వలన ఇలాంటి వేటగాళ్ళ ఉచ్చులో ఏన్ని మూగ జీవాలు బలి అవుతుంటే ఏమాత్రం పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన ఇలాంటి వేటగాళ్ళ ఉచ్చులో ఏన్ని మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయోనని గ్రామస్తులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇప్పటికైన ఈ కేసును ఉన్నత అధికారులు విచారణ జరిపి ఎంతమంది నిందితులున్నారో, వారి వద్ద నిషేధిత ప్రేలుడు పదార్థాలు ఏ మేరకు ఉన్నాయో స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

**ః– కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** గ్రామీణ ప్రాంతాల్లో పేదప్రజల ఆరోగ్యం కోసం నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో మదర్‌థెరిస్సా ఫౌండేషన్ మరియు మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెకెసి నంద్యాల జిల్లా చైర్మన్ పటాన్ హబీబ్ ఖాన్, నంద్యాల జిల్లా జనరల్ సెక్రటరీ వెంకట్ నాయుడు, ఓర్వకల్లు మండల అధ్యక్షుడు విశ్వేశ్వర్‌రెడ్డిల ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రటరీ బోయ కాటినేని రమణ, నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రధాన కార్యదర్శి రజాక్, సెక్రటరీ హుస్సేన్‌లు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరంలో రోగులకు వివిధ రకాల పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల ఉపాధ్యక్షుడు అయ్యస్వామి, మండల ఎస్‌సి సెల్ రామచంద్రుడు, కల్లూరు మండల అధ్యక్షుడు చిన్నయ్య, గడివేముల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, పాణ్యం మండల అధ్యక్షుడు మోసిన్ బేగ్, బిఎస్ ఉపాధిల్లా, కాంగ్రెస్ కార్యకర్తలు, మధర్‌థెరిస్సా ఫౌండేషన్ సభ్యులు, మెడికవర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు




విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** నగర శివారులో ఆదర్శ విద్యా మందిర్ మైదానంలో రాష్ట్ర స్థాయి రగ్బీ జూని యర్ అండర్–18 బాలబాలికల చాంపి యన్ షిప్ పోటీలు ఆదివారం ముగిశా యి. ఆదర్శ విద్యామందిర్ డైరెక్టర్ డాక్టర్ బి హరికిషన్, రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి రామాంజనేయులు విజేతలకు ట్రోఫీ లు, పతకాలు, ప్రశంసపత్రాలు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి కిషన్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటి పది మందికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. తమ విద్యా సంస్థ పలుమార్లు పోటీల కు వేదిక కావడం తనకు సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ చాటి విద్య ఉద్యోగాల్లో అవకా శాలను చేజిక్కించుకోవాలని ఆయన క్రీడాకారులను కోరారు. బాలుర విభాగంలో ప్రకాశం, కర్నూలు, విశాఖపట్నంలు మొదటి మూడు స్థానాల్లో నెగ్గి బహుమతులు అందుకున్నారు. బాలికల విభాగంలో గుంటూరు, అనంతపూర్, ఈస్ట్ గోదావరిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నెగ్గాయి. ముగింపు కార్యక్రమంలో రఘు ఇండియా ప్రతినిధి నోయల్ మ్యాచ్, వివిధ జిల్లాలకు చెందిన రగ్బీ సంఘం ప్రతినిధులు చంద్రశేఖర్, లక్ష్మణరావు, శంకరయ్య, మహబూబ్ సుభాని, కొండేపోగు చిన్న శంకన్న, శేషయ్య, గీతా, సుప్రియ, ఫాతిమా పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయక..

**హాలహర్వి, మేజర్ న్యూస్:** హాలహర్వి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల2006–2007 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక గురువుల ఆత్మీయ ఆనందోత్సవ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆచార్యవర్యులుతో కలిసి ఉప్పొంగిన సంతోష పారవశ్యంతో శుభ స్వాగత సుమాంజలులు సుమహారాలు ఆనాటి హృదయాల ఆనంద గీతం, మన జ్ఞాపకాలన్నీ మధురాతి మధురాలను పంచుకున్నారు. ఈ 18 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం అనంతరం వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్న నా ప్రియ మిత్రులారా! ఈ ఉరుకుల పరుగుల జీవితంలో ఒక్క రోజు మన పాత జ్ఞాపకాలను పాఠశాలలో గడిపిన ఆనందకరమైన,మధురమైన క్షణాలను నేమరు వేసుకునే అపూర్వ అవకాశం ఈ ఆత్మీయ కలయిక అని పూర్వ విద్యార్థుల అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయమ్మ, రియాజ్ ,వీరేష్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమానికి పదకొండు ఏళ్ళు

**రాంపల్లిలో కరపత్రాలను విడుదల చేసిన బిజెపి నాయకులు**



రాంపల్లిలో కరపత్రాలను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సంక్షేమ ఫలాలపై ఆదివారం రాంపల్లి గ్రామ పంచాయతీ లో బిజెపి నాయకులు కోయిలకొండ రంగయ్య, ఆర్కే సురేంద్ర, తుగ్గలి పెద్ద రంగన్న, శివశంకరాచారి, బోగోలురవినాథుడు, ఎర్రబాటి చందు, ఎన్ నరేష్,రేగటినాయుడు, కోయిలకొండ భాస్కర్, బంగారు బాలకృష్ణ,బంగారు రాజు, బంగారు తిమ్మరాజు,ఎర్రబాటి నారప్ప, కోయిలకొండ చందు,కోయిలకొండ జయవర్ధన్ ఎర్రబాటి లోకేష్ కోయిలకొండ రామ్ చరణ్ తదితరులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల వికసిత భారత్, పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారన్నారు. అందుకే బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రధానమంత్రి చేయని విధంగా ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సి.బెళగల్ మాజీ సర్పంచ్ కన్నుమూత

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జయరత్నమ్మ (75) ఆదివారం కన్నుమూశారు. జయరత్నమ్మ కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం కన్నుమూశారనీ కుటుంబ సభ్యులు తెలిపారు. జయరత్నమ్మ సి. బెళగల్ గ్రామానికి 2008నుండి2013వరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా సేవలందించారు. ఈమెకు ఇద్దరు కుమారులు ఒక్క కుమార్తె కలరని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పీజీఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**-మండల తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలో ప్రతిసోమవారం ప్రభుత్వ కార్యాలయాలలో అధికారుల ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి ఈకార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కరించేదరు. కావున మండల ప్రజలు ఈకార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు.

# ఘనంగా తూర్పు జయప్రకాశ్‌రెడ్డి పదవీ విరమణ




తూర్పు జయప్రకాశ్‌రెడ్డిని సత్కరించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్ః** ఉపాధ్యాయుడు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి పదవీ విరమణ వేడుకలను ఆదివారం పట్టణంలోని షాధిఖానా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొనన డోన్ మండల విద్యాశాఖ అధికారి రాజనరసప్ప మాట్లాడు తూ ఉద్యోగ రిత్యా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సర్వసాధారణమన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు మంచి విద్యాభోదన అందించి, వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే ఘనత ఒక ఉపాధ్యాయుడికే దక్కుతుందన్నారు. తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో విద్యార్థులకు విద్యను అందించి, నేడు ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారన్నారు. ఉపాధ్యాయుడు జయప్రకాశ్‌రెడ్డి అంకితభావంతో పనిచేసి తోటి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో కలివిడిగా ఉండటం సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన తూర్పు జయ ప్రకాశ్‌రెడ్డిని తోటి ఉపాధ్యాయులు, మిత్రులు, కుటుంబ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై దాడులు



**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం నెరణికి తాండ గ్రామంలోని కొండ ప్రాంతంలో గుట్టుగా తయారు చేస్తున్న నాటు సారా స్థావరాలపై ఆదివారం పోలీసులు విస్తృంగా దాడులు చేశారు. ఆలూరు సిఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్ఐ దిలీప్‌కుమార్,ఆలూరు ఎస్ఐ మహబూబ్‌బాష,పోలీసు సిబ్బంది కలిసి కార్డెన్ సర్చ్ చేపట్టారు. వెంకటేశ్ నాయక్ వద్ద 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆదేవిధంగా 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వసం చేశామన్నారు. మండలంలోని ఎక్కడైనా సారాను తయారు చేసినా అమ్మిన పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులో హెడ్ కాన్సిటేబుల్ నాయక్,పోలీసులు రామాంజినేయులురెడ్డి,వెంకటేశ్,జనార్ధన్ పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## ఎట్టకేలకు ముగిసిన సచివాలయ కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్



హాజరైన సచివాలయ ఉద్యోగులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదేళ్లు ఒకే చోట విధులు నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్ నిరసన సెగతో ఎట్టకేలకు ముగిసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి పట్టణ ప్రాంతాల్లోని సచివాలయ కార్యదర్శులకు శని,ఆదివారాల్లో నిర్వహించిన బదిలీల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. తొలిరోజు శనివారం అడ్మినిస్ట్రేటివ్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్, శానిటేషన్ కార్యదర్శులకు, రెండోరోజు ఆదివారం ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులకు కౌన్సిలింగ్ చేపట్టామన్నారు. జిల్లావ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 308సచివాలయాలు ఉండగా మొదటిరోజు 864మందికి, రెండోరోజు ప్లానింగ్ 155, అమినిటీస్ 170మందికి కౌన్సిలింగ్ పూర్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే బదిలీలు చేపట్టామని ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారికి ప్రస్తుత వార్డు, సొంత వార్డు మినహా ఇతర వార్డులు ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. కొంతమంది సచివాలయ ఉద్యోగులు కొన్ని అభ్యర్ధనలు తమ దృష్టికి



మాట్లాడుతున్న కమీషనర్ రవీంద్రబాబు

తీసుకురావడంతో వారి అభ్యర్ధనలు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని కమీషనర్ వెల్లడించారు. ఆన్‌లైన్ ఓపెన్ చేసి మాకు ఎక్కడ కేటాయించారనేది చెప్పలేదని ప్లానింగ్, అమినిటీస్ ఉద్యోగ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కమీషనర్ జోక్యం చేసుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకే బదిలీల ప్రక్రియ కొనసాగుతుందని ఎవరిపైన క్షక్ష్యపూరితంగా బదిలీలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్‌రెడ్డి, గూడూరు కమీషనర్ రమేష్‌బాబు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్‌ఈ శేషసాయి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాలలో యువకుడి దారుణహత్య

– మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** నంద్యాల తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలో పట్టణ శివారులో యువకుడు ఒకరు దారుణహత్యకు గురయ్యారు. మద్యం మత్తులో స్నేహితుల మధ్య తలెత్తిన ఘర్షణ ఒకరి హత్యకు దారి తీసిన ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసులు, యువకుడు తండ్రి తెలిపిన వివరాల్లోకి వెళితే... దేవనగర్‌కు చెందిన యువకుడు వినయ్ ఆదివారం ఇంటి వద్ద ఉండగా



వినయ్ (ఫైల్ ఫోటో)

తన స్నేహితులు తీసుకెళ్లారు. పట్టణ శివారులోని ఒక ఫంక్షన్ వద్దకు వెళ్లారు. అక్కడ ముగ్గురు స్నేహితుల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. రూ.35 వేలు వినయ్‌కు అతని స్నేహతుడు ఒకరు బాకి ఉన్నారు. ఆ



దారుణహత్యకు గురైన వినయ్ కుమార్

నగదు ఇస్తామని అక్కడికి పిలుచుకొని వెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ వినయ్‌ని కత్తులతో పొడిచి చంపారు. అనంతరం వినయ్ తండ్రికి స్నేహితులు ఒకరు ఫోన్ చేసి వినయ్‌ని ఎవరూ కత్తులతో పొడిచి చంపినట్లు సమాచారం అందించారు. వెంటనే కుటుంబసభ్యులు అక్కడికి చేరుకొనే సరికి వినయ్ రక్తమడుగులో పడి ఉన్నారు. వినయ్ గంజాయి కేసులో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వినయ్ తండ్రి పోలీసులను కోరారు. సిఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ స్నేహితుల మధ్య డబ్బు విషయంలో ఘర్షణ జరిగిందన్నారు. ఘర్షణలో వినయ్‌ని కత్తులతో పొడిచి చంపారన్నారు. పోలీసులు కేసు న మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్కూటీ నుండి పడి యువకుడు మృతి



మృతిచెందిన ప్రవీణ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారి 44 పంచలింగాల గ్రామ సమీపంలో కర్నూలుకు చెందిన ఇద్దరు యువకులు స్కూటీపై వస్తూ కిందపడడంతో ప్రవీణ్ (16)అనే యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. తాలుక పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగరలలోని వన్‌టౌన్ ఏరియా బండిమెట్ట ప్రాంతానికి చెందన ఇర్ఫాన్, ప్రవీణ్‌లు తెలంగాణకు వెళ్లి మద్యం సేవించి తిరిగి కర్నూలుకు వస్తుండగా పంచలింగాల దాటిన తర్వాత స్కూటీ అదుపుతప్పి కింద పడడంతో ఇర్ఫాన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ప్రవీణ్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మద్యం సేవించి అజాగ్రత్తగా, ఓవర్ స్పీడ్‌తో స్కూటీని నడపడంతోనే ఈప్రమాదం చోటు చేసుకు ందని పోలీసులు తెలిపారు. మృతుడు ప్రవీణ్‌ను పోస్టు



గాయపడిన ఇర్ఫాన్

మార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గాయపడి న ఇర్ఫాన్‌కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తాలుక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు పట్టణంలోని శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి దేవాలయం నందు ఆర్.ఎస్.ఎస్ విభాగ్ సహ భౌతిక ప్రముఖ విప్రనారాయణ చారి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజ నిర్వహించారు. భరత మాత హెగ్డే చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం విప్రనారాయణచారి మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్ ఏర్పడి నేటితో వంద సంవత్సరాలు ముగియం చాలా గర్వకారణమన్నారు. హిందువులు ఎప్పుడూ ఎలాంటి సమ స్య వాటిల్లినా ఆర్‌ఎస్‌ఎస్ ఒకటి ఉందని తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరి స్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ కండ కార్యవాహం చంద్రశేఖర్ రెడ్డి, కండ జిల్లా కార్యనిర్వహక అధికారి దాసరి శ్రీనివాసులు, కండ భౌతిక ప్రముఖ మేడం సతీష్, ముఖ్య అతిధిగా తల్లం సుబ్బ నాగ భూషణం, వీరితోపాటు వేటూరి రమణ, పాశం వెంకటేశ్వర్లు, మేడం శంకర్, గిరి, గొల్ల మనోహర్, కమ్మిరెడ్డి, సన్నిధి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



గురుపూజోత్సవంలో పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్ ప్రనారాయణచారి

## శ్రీ ఉడిపి కృష్ణుడిని దర్శించుకున్న శ్రీ మఠం పీఠాధిపతి



శ్రీ కృష్ణమఠంలో శ్రీ మఠం పీఠాధిపతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కర్ణాటకలోని శ్రీ ఉడిపి కృష్ణుని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి దర్శించుకునేందుకు ఉడిపి క్షేత్రానికి వెళ్లారు. పీఠాధిపతికి శ్రీ పుటిగే మఠం పీఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామిజీ జూనియర్ పీఠాధిపతి శ్రీ సుస్థిరేందర్ తీర్థ స్వామిజీ ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ ఉడిపి కృష్ణుని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం శ్రీ కృష్ణ మఠం ప్రాకార లోపల బంగారు రుత నిర్మాణ పనులను ప్రారంభించారు.

## టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

ఆదివారంనాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అద్యక్షతన జరిగిన విసృతస్థాయి సమావేశంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి సహచర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పార్టీ సీనియర్ నేతలు జిల్లా అద్యక్షులు నియోజకవర్గ ఇంచార్జిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమాలపై చర్చించారు.



పాల్గొన్న మంత్రి బి.సి

## రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించండి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామం సమీపం గల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల 5 సంవత్సరాల నుండి పంటలు నష్టపోతున్న రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మరియు భూములు కోల్పోయిన రైతు కుటుంబానికి పర్మనెంట్ ఉద్యోగం కల్పించి ఫ్యాక్టరీ వారు కొనుగోలు చేసి బీడు భూములను రైతులకు పంటలు వేసుకునే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం జారీ చేసిన జి.వొ నెం. 271 ప్రకారం స్థానికులకే 75శాతం ఉద్యోగాలు కల్పించాలని రైతు సంఘం నాయకులతో రాంకో ఫ్యాక్టరీ వారు చర్చలు జరిపారు. కానీ ఫ్యాక్టరీ వారు ఎలాంటి హామీలు నెరవేర్చలేదు కావున సోమవారం రైతు సంఘం మరియు ప్రజా సంఘాల నాయకులు ధర్నాకు పిలుపునిచ్చారు కావున రైతులందరూ ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## బ్రహ్మగుండం పరిధిలో 40ఏళ్ళ నీలగిరి చెట్లు నరికివేత..



నీలగిరి చెట్లను నరికివేసిన వైనం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని బ్రహ్మగుండం క్షేత్రం వద్ద ఉన్న పాతకోనేరుకు ఆనుకొని ఉన్న పులికుంట ప్రక్కన దాదాపు 40 ఏళ్ళనాటి వందలాది నీలగిరి చెట్లను నరికివేతకు గురైయ్యాయి. మూడు రోజులుగా చెట్లను నరికి ట్రాక్టర్ల ద్వారా తీసుకువెళ్తున్నారని స్థానిక రైతులు నుండి సమాచారం. ఆదివారం అటవీ శాఖ అధికారులు వస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడి నుండి పరారైనట్లు తెలిసింది. ఆ ప్రాంతం చుట్టుప్రక్కల రైతులు, పూర్వీకుల సమాచారం మేరకు పులికుంట ప్రక్కన యాపర్లపాడు రిజర్వ్ ఫారెస్ట్ విస్తరించి ఉందని, దాదాపు 40ఏళ్ళ క్రితం నుండి కొండ అం చున సమతలంగా ఉండడంతో వెల్దుర్తి పట్టణానికి చెందిన కొందరు వ్యవసాయ పంటలు సాగు చేసుకుంటున్న ముసుగులో చెట్లను నరికివేయడం ఎంతవరకు సమంజసమో అటు అటవీశాఖ అధికారులు, ఇటు రెవెన్యూ అధికారులు తెల్చాల్సి ఉందని వెల్దుర్తి గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతం తమ పరిధిలోనిది అంటూ ఈ నీలగిరి చెట్లను నాటినట్లు సమాచారం. కాగితం పరిశ్రమకు ముడిసరుకైన, ఆకులతో నీలగిరి తైలం తీసే ఈ నీలగిరి(యాకలిప్టస్, జామాయిల్, మైసూరం చెట్లు అని కూడా పిలుస్తారు.) చెట్లను దాదాపు 40 ఏళ్ళ పాటు పెంచి ఈ రోజుల్లో కొట్టేయడంపై అసలు ఈ స్థలంలో చెట్లను నాటింది అటవీశాఖ అధికారులా లేక సంబందిత రైతులా అన్నది తెలియాల్సి ఉంది. అలాగే ఈ ప్రాంతం రెవెన్యూ పరిధిలోనిదా లేక అటవీశాఖ పరిధిలోనిదా అనే విషయాన్ని కూడా అధికారులు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై యాపర్లపాడు అటవీశాఖ బీట్ ఆఫీసర్ రేణుక, ఫారెస్ట్ డివిజన్ రేంజ్ ఆఫీసర్ ఓబులేసు పూర్తి స్థాయి విచారణ జరపనున్నట్లు వారు తెలిపారు.